క్లుప్తంగా

పైపులైన్‌కు మరమ్మతు

కళ్యాణదుర్గం: బోరంపల్లి వద్ద లీకేజీలు ఏర్పడిన శ్రీరామరెడ్డి తాగునీటి పథకం పైపులైన్లకు అధికారులు ఆదివారం మరమ్మతులు చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా శ్రీరామరెడ్డి పథకం కార్మికులు సమ్మెలో ఉన్న విషయం తెలిసిందే. అయితే కార్మికులు సమ్మెలో ఉండటంతో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. పైపులైన్ల లీకేజీలు ఏర్పడిన ప్రాంతంలో ఐరన్ పైపులను వేసి శాశ్వతంగా లీకేజీలను అరికట్టేందుకు చర్యలు చేపట్టారు. బోరంపల్లి వద్ద అధికారులు పనులు చేస్తున్నారని తెలుసుకున్న కొందరు కార్మికులు పనులను అడ్డుకునేందుకు యత్నించారు. రూరల్ పోలీసులు రంగ ప్రవేశం చేసి పనులు జరిగేలా చర్యలు చేపట్టారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా తాయిశేఖర్


తాయి శేఖర్‌ను అభినందిస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా తాయి శేఖర్ గెలుపొందారు. ఆదివారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మంటపంలో రాయదుర్గం ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నిక పోటాపోటీగా జరిగాయి. ఈసారి అధ్యక్ష ఎన్నికకు పోటీలో జయంతి సురేష్‌కుమార్, తాయి రాజశేఖర్ నిలిచారు. ఎన్నికల్లో మొత్తం 604 ఓట్లకుగాను తాయి శేఖర్‌కు 347, సురేష్‌కుమార్‌కు 257 ఓట్లు వచ్చాయి. 90 ఓట్ల మెజార్టీతో తాయి రాజశేఖర్ గెలుపొందారు.వైఎస్సార్‌సీపీ నాయకులు పొరాళ్ల శివకుమార్, గోల్డ్ ఇస్మాయిల్, కౌన్సిలర్ మంజునాథ, రామాంజనేయులు సన్మానించారు.

కాలువల్లో పూడిక తీయించండి

కూడేరు: అరవకూరు చెరువులోకి నీరు వచ్చే కాలువల్లో పూడిక తీయించాలని స్థానిక ప్రజలు కలెక్టర్ వినోద్‌కుమార్‌ను ఆదివారం కలిసి వినతిపత్రం అందించారు. ప్రాథమిక పాఠశాలలో అదనపు గదులు, ప్రహరీ నిర్మించాలని విన్నవించుకున్నారు. శ్మశాన వాటికను సర్వే చేయించి, ప్రహరీ నిర్మించాలని కోరారు.

ఉన్నత చదువుతోనే భవిష్యత్


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం: విద్యార్థులు విద్యార్థి దశ నుంచే ఉన్నత చదువుకు ప్రణాళిక నిర్దేశించుకుంటే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని శ్రీసత్యసాయి జిల్లా జడ్జి శైలజ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక గోల్డెన్ బెల్స్ ఉన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో 500 పైగా మార్కులు సాధించిన 28 మంది విద్యార్థులకు నగదు పురస్కారాలు పంపిణీ చేశారు. జడ్జితో పాటు హోలీ స్పిరిట్ ఫాదర్స్ వైస్ ప్రొవిన్షియల్ ఫాదర్ జాన్ పీటర్, సీనియర్ న్యాయవాది తిప్పేస్వామి హాజరై మాట్లాడారు. పాదర్ జీన్స్ మాట్లాడారు. పాఠశాల టాపర్లు మృజ్వల, విష్ణు, మధుమిత, మోక్షిత్‌కు రూ.15 వేల చెక్కు అందజేశారు. 500 పై బడి మార్కులు సాధించిన 24 మందికి నగదు బహుమతులు అందించారు. పీటీఏ అధ్యక్షులు అర్జున్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సాహిత్య సమ్మేళనం


సమావేశంలో పాల్గొన్న కర్ణాటక, ఆంధ్ర వక్తలు

కుందుర్పి: మండల కేంద్రంలో కన్నడ సాహిత్య పరిషత్ గడినాడ శాఖ 9వ సాహిత్య సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. అనంతరం స్థానిక ఆర్‌డీటీ కళ్యాణ మందిరంలో మాజీ వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కర్ణాటక కన్నడ సాహిత్య సమ్మేళనంపై వివరించారు. కార్యక్రమంలో కన్నడ కేంద్ర సాహిత్య పరిషత్ అధ్యక్షులు మహేష్, ఆంధ్రా సమేళన అధ్యక్షులు సత్యనారాయణశాస్త్రి, కన్నడ సాహిత్య పరిషత్ ఆంధ్ర గడినాడ కన్వీనర్ ఆంజనకుమార్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీపీ నాగరాజు, సర్పంచ్ రామూర్తి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ హనుమంతరాయుడు, నరేష్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వివాద రహితుడు ఈశ్వరయ్య


ఏఎస్‌ఐను సన్మానిస్తున్న సీఐ, ఎస్‌ఐ

కణేకల్లు: ఏఎస్‌ఐ ఈశ్వరయ్య ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగి అందరి మన్ననలూ పొందారని రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, కణేకల్లు ఎస్‌ఐ నాగమధు తెలిపారు. ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏఎస్‌ఐ ఈశ్వరయ్య పదవీ విరమణ సన్మాన సభ జరిగింది. సీఐ, ఎస్‌ఐలు మాట్లాడారు. సీఐ, ఎస్‌ఐ, బొమ్మనహాళ్, డి.హిరేహాళ్ ఎస్‌ఐలు నబీరసూల్, గురుప్రసాద్ రెడ్డి, ఏఎస్‌ఈ శంకర్‌రెడ్డి, సిబ్బంది ఏఎస్‌ఐను సన్మానించారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జిల్లా కోశాధికారి పాటిల్ నాగిరెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ మాబుసాబ్, మాజీ వైస్ సర్పంచు ఆనంద్‌రాజ్, ఏఎస్‌ఐని సన్మానించారు.

క్యూ కట్టిన రేషన్ కష్టాలు

ఇంటి వద్ద రేషన్ పంపిణీ వద్దు.. దుకాణాల వద్ద పంపిణీ ముద్దు అని కూటమి ప్రభుత్వం కొత్త నిర్ణయం తీసుకుంది. కార్డుదారులు జూన్ 1 నుంచి పాత పద్ధతి అంటే చౌకధాన్యపు దుకాణాల వద్దకు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోవాలని నిర్ణయించింది. దీంతో రేషన్ కార్డుదారులు ప్రభుత్వ చౌక దుకాణాల వద్ద సరుకుల కోసం పడిగాపులు కాయాల్సి వచ్చింది. రేషన్ షాపుల వద్ద ఆదివారం మొదటిరోజే కార్డుదారులు బారులు తీరారు. గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఎండీయూ వాహనాల ద్వారా ఇళ్ల వద్దకే వెళ్లి ప్రతి నెలా నిత్యావసర సరుకులు అందించేవారని, కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక మళ్లీ పాత కష్టాలు మొదలయ్యాయని ప్రజలు చర్చించుకున్నారు.


ఉరవకొండ గాంధీచౌక్ వద్ద ఉన్న రేషన్ షాపు వద్ద ఉదయం 6 గంటలకే బియ్యం కోసం క్యూలో నిల్చున్న మహిళలు


ఉద్దేహాళ్‌లో ఓ రేషన్ షాపు వద్ద బియ్యం కోసం పడిగాపులు కాస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్: రేషన్ బియ్యం కోసం క్యూ లైన్‌లో నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది. లబ్ధిదారులు పనులు మానుకొని రోజంతా రేషన్ షాపుల దగ్గర పడిగాపులు కాయాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం ఎండీయూ వ్యవస్థను రద్దు చేసి జూన్ 1వ తేదీ నుంచి రేషన్‌షాపుల వద్దనే బియ్యం తీసుకోవాలని నిర్ణయించింది. దీంతో రేషన్ బియ్యం కోసం లబ్ధిదారులు రేషన్ షాపుల వద్ద క్యూ కట్టారు. బొమ్మనహాళ్ మండలంలో 39 రేషన్ షాపుల్లో బియ్యం కోసం కార్డుదారులు ఆదివారం ఉదయం నుంచి భారీగా క్యూ లైన్లు కట్టారు. కొన్ని షాపుల వద్ద అయితే శనివారం రాత్రే రేషన్ సరుకుల కోసం కార్డులను లైన్‌లో పెట్టారు. ఉదయం నుంచి మహిళలు రేషన్ షాపుల వద్ద క్యూ లైన్‌లో నిలబడితే కొన్ని చోట్ల సర్వర్లు మొరాయించడంతో ఏమి చేయలేక రేషన్ షాపు వద్దనే కింద కూర్చొని రేషన్ కోసం ఎదురు చూసే పరిస్థితి వచ్చింది.

రేషన్... పరేషాన్

కణేకల్లు: కణేకల్లులో చౌకధాన్య డిపోల వద్ద రేషన్ కోసం ప్రజలు క్యూ కట్టారు. కూటమి సర్కార్ రేషన్ డోర్ డెలివరీకి స్వస్తి పలికింది. ఎండీయూ వాహనాల విధానాన్ని రద్దు చేసింది. దీంతో నిరుపేదలకు కష్టాలు తప్పడం లేదు. గతంలో ఇళ్ల వద్దే రేషన్ తీసుకున్న ప్రజలు.. కూటమి ప్రభుత్వ కొత్త విధానాలతో అన్ని పనులూ మానుకొని చౌకధాన్య డిపోల వద్ద క్యూ కట్టి మరీ రేషన్ తీసుకుంటున్నారు. ఉదయం 7 గంటలకే చౌకధాన్య డిపోల వద్ద ప్రజలు బారులు తీరారు. తమ వంతు రాగానే రేషన్ తీసుకొని నెత్తిన పెట్టుకొని ఇళ్లకెళ్లారు. రేషన్ కోసం ఇలా కష్టాలు పడాల్సి వస్తోందని కలలో కూడా అనుకోలేదని వృద్ధులు, మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.

నిత్యావసరాలకు కటకట

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ఎండీయూ వాహనాల ద్వారా ఇళ్ల వద్దే రేషన్ అందించే విధానాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేయడంతో మళ్లీ కార్డుదారులకు కష్టాలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించి ఒక్కటి అమలు చేయకుండా వంచన పాలన సాగిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం.. ప్రజలకు అదనంగా రేషన్ కష్టాలు తెచ్చిపెట్టింది. ఆదివారం ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా రేషన్ షాపుల వద్ద క్యూలైన్లు దర్శనమిచ్చాయి. కార్డుదారులు ఉదయం 6 గంటల నుంచి క్యూలైన్లో పడిగాపులు కాచి బియ్యం తెచ్చుకుంటున్నారు. రేషన్ షాపుల వద్ద కార్డుదారులు కూటమి ప్రభుత్వంపై నానా శాపనార్థాలు పెట్టడం కనిపించింది.


కణేకల్లు పాత పోలీసుస్టేషన్ వద్ద ఓ స్టోర్‌లో రేషన్ కోసం వేచి చూస్తున్న ప్రజలు

రేషన్ షాపు ప్రారంభం

బొమ్మనహాళ్: మండలంలోని కురువల్లి గ్రామంలో రేషన్ షాపును తహసీల్దార్ మునివేలు ఆదివారం ప్రారంభించారు. ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ లోపు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ షాపులు తెరిచి ఉంటాయన్నారు. కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షుడు పయ్యావుల మోహన్‌బాబు, కొత్తపల్లి మల్లికార్జున, యర్రగుంట వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


కిష్టప్ప కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న జీకే కృష్ణమూర్తి

కళ్యాణదుర్గం రూరల్: కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరు వైదేహి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ తిమ్మరాజమ్మ భర్త కిష్టప్పను బడుగు బలహీన వర్గాల నేత జీకే కృష్ణమూర్తి ఆదివారం పరామర్శించారు. మెరుగైన చికిత్స అందజేయాలని వైద్యులను కోరారు. అనంతరం చికిత్స కోసం రూ. 50 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, గణేష్, నవీన్, ప్రవీణ్‌రాజ్, పాల్గొన్నారు.

20వేల ఎకరాల్లో పండ్ల మొక్కలు

కుందుర్పి: మండల వ్యాప్తంగా జూలై చివరి నెలకల్లా 20వేల ఎకరాల్లో పండ్ల మొక్కలు సాగు చేస్తామని ఆదివాసీ వెల్ఫేర్ ఫౌండేషన్ మేనేజర్ నవీన్‌కుమార్ తెలిపారు. ఏడాది పాటు వాటి సంసరక్షణకు రైతులకు డబ్బులు అందిస్తామన్నారు.ఆదివారం నాగేపల్లి, పిల్లలపల్లి తదితర గ్రామాల్లో పండ్లమొక్కల పెంపకం పనులను స్థానిక కుసుమగిరి రైతు సంఘం సీఈఓ నరసింహామూర్తితో కలసి ప్రారంభించారు. కార్యక్రమంలో కుసుమగిరి రైతు సంఘం డైరెక్టర్లు సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీపతి ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

మోసకారి పాలనపై ఉద్యమిద్దాం

- మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపు


ఉరవకొండలో వెన్నుపోటు దినం పోస్టర్లను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, పార్టీ నేతలు

ఉరవకొండ: మోసకారి పాలనపై కలసికట్టుగా ఉద్యమిద్దామని ఉరవకొండ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఎద్దేవా చేశారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఈ నెల 4న ఉరవకొండలో నిర్వహించ తలపెట్టిన వెన్నుపోటు నిరసన ర్యాలీ పోస్టర్లను పార్టీ శ్రేణులతో కలసి స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన విడుదల చేశారు.

అబద్ధాల టీడీపీ మహానాడు ..

అనంతరం విలేకరుల సమావేశంలో విశ్వ మాట్లాడారు. మోసకారీ సంక్షేమంతో ప్రజల్ని వంచిస్తూ, వారిపై పన్నుల భారం మోపుతూ, ఏపీని అప్పుల ఊబిలో నెట్టేసి, తన ఖజానా నింపుకుంటున్నారని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేసింది కాక.. సిగ్గు లేకుండా మహానాడులో పచ్చి అబద్ధాలను వల్లె వేయించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కడపలో జరిగిన టీడీపీ మహానాడు మొత్తం పచ్చి అబద్ధాలతోనే సాగిందన్నారు. రూ.20 లక్షల కోట్లతో అమరావతిని నిర్మిస్తున్నట్లు చెబుతున్న సీఎం చంద్రబాబు వెనుకబడిన రాయలసీమ ప్రాంతాలకు ఏం చేస్తారో కనీసం మాట మాత్రమైనా చెప్పలేదన్నారు. ఏడాది పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాలను నమ్మించి మోసగించారన్నారు. కనీసం ఉపాధి కూలీల బిల్లులు చెల్లించలేదన్నారు. ఎండీయూ విధానాన్ని రద్దు చేయడంతో యువత ఉపాధి కోల్పోయిందని, ప్రజలపై విద్యుత్ భారం పెంచి, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశన్నంటేలా చేశారని మండిపడ్డారు. ఏపీలో జీఎస్టీ వసూళ్లు పడిపోయాయని, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఆదాయం పడిపోయిందని, ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారన్నారు. ఇటీవల కాగ్ తన నివేదికలో స్పష్టం చేసిందన్నారు. మోదీ వద్ద ఇప్పటి వరకు విభజన హామీల ప్రస్తావనను సైతం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ లేవనెత్తలేదన్నారు. దగాకోరు పాలనపై ఈ నెల 4న తలపెట్టిన వెన్నుపోటు దినం ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వీరన్న, ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగప్రసాద్, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, లత్తవ రంగోవిందు, యోగేంద్రరెడ్డి, ఏసీ ఎర్రిస్వామి, వెంకటేష్, ఓబన్న, తదితరులు పాల్గొన్నారు.

దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొందాం..

నియోజకవర్గంలో కూటమి నేతలు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలే టార్గెట్‌గా దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వీటన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొని, పోరాడదామని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఉరవకొండలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సీపీ వీరన్న అధ్యక్షతన జరిగిన సమావేశం జరిగింది. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి నియోజకవర్గంలో మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరుడు శీనప్ప కనుసన్నల్లో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఇసుక అక్రమ రవాణాతో పాటు గ్రామ గ్రామానా వెలసిన బెల్టుషాపులతో పాటు పెద్ద ఎత్తున టీడీపీ నేతల ఆశీస్సులతో పేకాట కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. వీటన్నింటిపైనా కలిసికట్టుగా పోరాడాలన్నారు.

చంద్రబాబు వైఫల్యాలను ఎండగడదాం


పోస్టర్లు విడుదల చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి, నరేష్‌కుమార్‌రెడ్డి, పార్టీ శ్రేణులు

- రాయదుర్గం సమన్వయకర్త మెట్టు

రాయదుర్గంటౌన్: చంద్రబాబు వైఫల్యాలను ప్రజల్లో ఎండగడదామని వైఎస్సార్‌సీపీ రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో పార్టీ అర్బన్, రూరల్ కన్వీనర్లు, జిల్లా, పట్టణ, మండల అనుబంధ కమిటీ ల అధ్యక్షులు, నాయకులతో సమావేశం నిర్వహించా రు. నూతనంగా ఎన్నికైన కమిటీ నాయకులతో పరి చయ కార్యక్రమం, పార్టీ బలోపేతానికి తీసుకోవా ల్సిన ప్రణాళికలపై క్షేత్రస్థాయిలో చర్చించారు.

ధైర్యంగా ముందుకు సాగుదాం..

నాయకులు, కార్యకర్తలే పార్టీకి బలమని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని ధైర్యంగా ముందుకెళ్దామని మెట్టు గోవిందరెడ్డి నాయకులు, కార్యకర్తలకు భరోసా కల్పించారు. మండల కన్వీనర్లు, జిల్లా అనుబంధ కమిటీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు సమష్టిగా పార్టీని బలోపేతం చేద్దామన్నారు.

కాలవ శ్రీనివాసులది అసమర్థ పాలన:

ఎన్నికలప్పుడు గొప్పలు చెప్పిన కాలవ శ్రీనివాసులు ఏడాది కాలంగా ప్రజలకు చేసిందేమీలేదని మెట్టు గోవిందరెడ్డి విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమం ప్రజల్లో కనిపించకపోయినా కాలవ శ్రీనివాసులు, టీడీపీ నాయకుల అవినీతి, అక్రమాలు మాత్రమే రాజ్యమేలుతున్నాయన్నారు. ఇసుక, మట్టి, మైన్స్‌ను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారన్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులతో దోపిడీ చేస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, మండల కన్వీనర్ గొల్ల రామాంజనేయులు, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళ్ల శివకుమార్, చేనేత విభాగం జిల్లా కమిటీ అధ్యక్షుడు చంచుల నాగప్ప, జిల్లా మైనారిటీ విభాగం కార్యదర్శి బషీర్ అహ్మద్, కౌన్సిలర్ గోవిందరాజులు, పట్టణ ఉపాధ్యక్షులు గోల్డ్ ఇస్మాయిల్, పలువురి రాము, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు, మండల వైస్ ఎంపిపి అరుణ్‌కుమార్, దొడగట్ట అంజనేయులు, ప్రశాంత్‌యాదవ్, నిజాముద్దీన్, ఇమ్రాన్, ఆనందరెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి దగా, మోసాలను ఎండగడదాం

రాయదుర్గంటౌన్: కూటమి ప్రభుత్వ దగా, మోసాలను ఎండగడదామని వైఎస్సార్ సీపీ శ్రేణులకు వైఎస్సార్ సీపీ అనంతపురం పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకుడు నరేష్ కుమార్‌రెడ్డి, సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 4న రాయదుర్గంలో జరిగే చంద్రబాబు 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీ ఉంటుందన్నారు. ఆదివారం మెట్టు క్యాంపు కార్యాలయంలో వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ పోస్టర్లను విడుదల చేశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్ర జలు తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు.

అప్పుల ఊబిలో రాష్ట్రం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకుడు నరేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, రాయదుర్గం మండల కన్వీనర్ రామాంజనేయులు, గుమ్మఘట్ట కన్వీనర్ గౌని కాంతారెడ్డి, కణేకల్లు కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందారెడ్డి, బొమ్మనహాళ్ కన్వీనర్ రామాంజనేయులు, డి.హీరేహాళ్ కన్వీనర్ రవీంద్రరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, జిల్లా, రాష్ట్ర అనుబంధ విభాగాల నాయకులు ఉషారాణి, నాగిరెడ్డి, రాజగోపాలరెడ్డి, బీటీపీ గోవిందు, పొరాళ్ల శివకుమార్, గోల్డ్ ఇస్మాయిల్, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం పోస్టర్ల ఆవిష్కరణ



కళ్యాణదుర్గంలో 'వెన్నుపోటు దినం' పోస్టర్లు ఆవిష్కరిస్తున్న తలారి రంగయ్య, ఉమా

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు, రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, నాయకులతో కలిసి ఈనెల 4న నిర్వహించనున్న వెన్నుపోటు దినం పోస్టర్లు ఆది వారం ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పా టై ఏడాది పూర్తయినా ఒక్క సంక్షేమ పథకమూ అమలు చేయలేదని విమర్శించారు. చంద్రబాబు ప్రజలకు వెన్నుపోటు పొడిచిన దినంగా వైఎస్సార్‌సీపీ ప్రకటించిందన్నారు. పట్టణంలో 4న ఉదయం 10 గంటలకు ఆర్డీటీ హాస్పటల్ నుంచి ఆర్డీఓ ఆఫీస్ వరకు పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో వెళ్లి ఆర్డీఓ వసంతబాబుకు వినతిపత్రం అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ రాజ్‌కుమార్, జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు హనుమంతురెడ్డి, లీగల్ సెల్ కార్యదర్శి దాదాఖలందర్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కిరీటి, వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి బోరంపల్లి రామిరెడ్డి, వికలాంగుల అధ్యక్షులు పాతలింగ, యూత్ అధ్యక్షుడు చరణ్, నాయకులు ఆంజనేయు లు, మల్లి, రామాంజనేయులు, మురళి, మల్లాపురం మల్లి, లాయర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేద్దాం


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కళ్యాణదుర్గం (కంబదూరు): ఆర్డీటీ పరిరక్షణకు మాజీ ఎంపీ తలారి రంగయ్య చేస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయ కులు పిలుపునిచ్చారు. ఆదివారం కంబదూరు ఎస్సీ కాలనీలో నాయకులు సమావేశం అనంతరం లక్ష్మీ నరసింహ స్వామి, సాయిబాబా ఆలయా ల్లో పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంతరాయుడు, పట్టణ కన్వీనర్ వడ్డే వెంకటప్ప, ఎంపీపీ భీమేష్, వైస్ ఎంపీపీ సోమశేఖర్, సీనియర్ నాయకులు నీలి శంకరప్ప, ఎంపీటీసీలు మల్లేశు, మీ సేవ కుమార్, తాలూకా ఆర్టీఐ కన్వీనర్ కిరణ్, మల్లేశ్వర స్వామి ఆలయ మాజీ ధర్మకర్త మల్లారి వెంకటేశులు, రామస్వామి, గోపి, మల్లికార్జున, కో ఆప్షన్ ఫయాజ్, మైనార్టీ తాలూకా అధ్య క్షుడు దాదు, నాయకులు జయరాములు, ఒంటారెడ్డిపల్లి వెంకటేశులు, లోకేష్, భాస్కర్, అండేపల్లి రమేష్, రవి, ఈడిగ హరీష్, ఎంఆర్‌పీఎస్ నగేష్,గంగాధర్, శ్రీకాంత్, నరసింహమూర్తి, భరత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతం కావాలని ప్రార్థనలు

కళ్యాణదుర్గం రూరల్: ఆర్డీటీ పరిరక్షణ కోసం మాజీ ఎంపీ రంగయ్య చేస్తున్న పాదయాత్ర విజయవంతం కావాలని పట్టణంలోని దొడగట్ట రోడ్డు వద్ద ఉన్న జీఎం చర్చిలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆది వారం ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మారుతమ్మ, వైస్ ఎంపీపీ కాంతమ్మ, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు కిరీటి, యూత్ అధ్యక్షులు చరణ్, వాణిజ్య విభాగం కార్యదర్శి బోరంపల్లి రామిరెడ్డి, నాయకులు ఆంజనేయులు, మల్లి, మల్లాపురం మల్లి, రామాంజనేయులు, పాస్టర్లు పాల్గొన్నారు.

రంగయ్య పాదయాత్రలో భాగస్వాములవుదాం

బ్రహ్మసముద్రం: ఆర్డీటీ పరిరక్షణ కోసం చేసే పాదయాత్రలో భాగస్వాములవుదామని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని గోపాల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరప్ప, ఎంపీపీ కంబం చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా, తాలూకా అనుబంధ సంఘాల నాయకులు గోపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, పాతలింగప్ప, సంజీవ్, అభిలాషిరెడ్డి, నాయకులు మంజునాథ్, ఈశ్వర్‌రెడ్డి, చిన్నమల్లి, కొండపురం రాము, తిరుపాలరెడ్డి, గోవిందప్ప, తిప్పేస్వామి, అంజి, గోవింద్, తిమ్మరెడ్డి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

గిరిజన సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

కళ్యాణదుర్గం: స్థానిక జీఎస్ఎస్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఆదివారం జీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిప్పేస్వామి నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు ధనుంజయ నాయక్ ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక జరిగింది. రాయలసీమ జిల్లాల అధ్యక్షుడిగా సర్య నాయక్, అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా బాబు నాయక్, కంబదూరు మండల అధ్యక్షుడిగా సూర్య నాయక్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఆర్‌కే రాజు, మల్లిపల్లి వెంకటరమణ, కె.నాగేంద్రతో పాటు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్ నాశనం చేస్తారా..?

కూడేరు: పదోతరగతి విద్యార్థుల భవిష్యత్‌ను కూటమి ప్రభుత్వం నాశనం చేసిందని వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి మండిపడ్డారు, ఆదివారం కూడేరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ గొప్పలకు పోయి తక్కువ సమయంలో పదో తరగతి మూల్యాంకనం చేయడంతోనే పొరపాట్లు జరిగాయన్నారు. తొందరపాటుతో తప్పులు దొర్లి ఫెయిలైన విద్యార్థులకు ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా రీవాల్యుయేషన్ చేసి ఫలితాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు.

జక్కలవడికి శివారులో చిరుత సంచారం

కణేకల్లు: మండలంలోని జక్కలవడికి గ్రామ శివారులో శనివారం అర్ధరాత్రి ఆవుదూడపై చిరుతదాడి చేసి చంపేసింది. గ్రామ శివారులో మురిడి హనుమాపురానికి చెందిన రైతు అంగడి భాస్కర్‌రెడ్డి తన తోటలో ఆవుదూడను కట్టేసి ఇంటికెళ్లాడు. అర్ధరాత్రి చిరుత తోటలో ప్రవేశించి, ఆవు దూడను తినేసింది.

నేడు సమావేశం

శెట్టూరు: మండల కేంద్రంలోని సోమనాథరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో కార్యకర్తలు,నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం ఉంటుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎమ్మెస్ హనుమంత నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు.

ధర్నా విజయవంతం చేయండి

ఉరవకొండ రూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించనున్న కౌలురైతుల ధర్నాను విజయవంతం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగారెడ్డి, బాల రంగయ్య, నియోజకవర్గ అధ్యక్షులు సురేష్, వెంకటేష్ ఆదివారం పిలుపునిచ్చారు.

యువకులకు గాయాలు

కళ్యాణదుర్గం రూరల్: పాపంపల్లి- గరుడాపురం మధ్య ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొని ముగ్గురు యువకులు గాయపడ్డారు. కొత్తూరు గ్రామానికి చెందిన శ్రీహరి, జగన్, నరసింహ వ్యక్తిగత పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై ఆదివారం బెలుగుప్ప మండలం రామసాగరానికి వెళ్లి తిరిగి కొత్తూరుకు వెళ్తుండగా గరుడాపురం- పాపంపల్లి గ్రామాల మధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొనింది. శ్రీహరి పరిస్థితి విషమంగా ఉండటంతో డాక్టర్ల సూచన మేరకు అనంతపురం తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మెట్ట సాగు పద్ధతులపై అవగాహన అవసరం

బెళుగుప్ప: మెట్ట సాగు పద్ధతులపై అవగాహన అవసరమని హైదరాబాదు సీనియర్ సైంటిస్టు ఎస్. ఎస్ రాజు, కేవీకే కోఆర్డినేటర్ చంద్రాయుడు పే ర్కొన్నారు. ఆదివారం శీర్పి, గుండ్లపల్లి, హనిమరెడ్డిపల్లి గ్రామాల్లో కళ్యాణదుర్గం కేవీకే వ్యవసాయ శాస్త్రవేత్తలతో వికసిత సంకల్ప అభియాన్ ద్వారా మెట్టసాగు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శెట్టూరు మండల పరిధిలోని తిప్పనపల్లి, ములకలేడు, హనుంపల్లి రైతులకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై మెలకువలు తెలియజేశారు. శాస్త్రవేత్తలు బాలాజీ నాయక్, శిరీష, యుగంధర్, మల్లికార్జున, హరిణి, ఎఫ్‌పీఓ కోఆర్డినేటర్ టీసీ తిప్పేస్వా మి, ఏఈఓ అంజినేయులు, వీహెచ్‌ఏ లిఖిత పాల్గొన్నారు.


బుక్‌లెట్లు విడుదల చేస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు